JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
మేడ్చల్ - మల్కాజిగిరి | బుధవారం 11-02-2026
Medchal - Malkajgiri | Wednesday 11-02-2026
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 256
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 256 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889 call me
jayabheripaper@gmail.com

# స్తంభించిన లోకసభ
## మోదీపై దాడికి కాంగ్రెస్ మహిళా ఎంపీల యత్నం

- బీజేపీ వీడియో విడుదల - స్పీకర్‌కు ఫిర్యాదుల వెల్లువ
- స్పీకర్ పై అవిశ్వాసం
- పార్లమెంట్ చేస్తే భాద వేస్తోంది


2 లో

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 :**
పార్లమెంట్ వేదికగా అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. గత బుధవారం సభలో చోటుచేసుకున్న పరిణామాలపై అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి. గత బుధవారం లోక్‌సభలో చోటు చేసుకున్న అసాధారణ పరిణామాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా చోటుచేసుకున్న రభసపై బీజేపీ మహిళా ఎంపీలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని మోదీ సీటును చుట్టుముట్టడమే కాకుండా, ఆయన ఛాంబర్ వైపు దూసుకెళ్లడం అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్పీకర్ ఓం బిర్లాకు బీజేపీ మహిళా ఎంపీలు లేఖ రాశారు. ఈ వివాదానికి బలం చేకూర్చేలా బీజేపీ ఒక వీడియోను విడుదల చేసింది. అందులో కాంగ్రెస్ మహిళా ఎంపీలు వ్యూహాత్మకంగా ప్రధాని సీటు వైపు వెళ్లడం, ఒకరికొకరు సైగలు చేసుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. ఇది కేవలం ఆకస్మిక నిరసన కాదని, ప్రధానిని భయపెట్టేందుకు చేసిన ముందస్తు ప్రణాళిక అని బీజేపీ ఆరోపిస్తోంది. సభలో పేపర్లు విసరడం, వెల్‌లోకి దూసుకెళ్లడం వంటి చర్యలు పార్లమెంటరీ మర్యాదలను మంటగలిపాయని బీజేపీ మహిళా ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పీకర్ తీసుకునే ఏ చర్యకైనా తాము మద్దతుగా ఉంటామని వారు స్పష్టం చేశారు. మరోవైపు బీజేపీ ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది.

# విశాఖ మెట్రోకు గ్రీన్ సిగ్నల్

- ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు
- కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ


2 లో

**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10 :**
ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి భారీ శుభ వార్త అందింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం తెలిపింది. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబుకు ఈ మేరకు ఈ సానుకూల స్పందన లభించడం గమనార్హం. సోమవారం రాత్రి ఢిల్లీకి చేరుకున్న సీఎం చంద్రబాబు, ఇవాళ పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలోనే కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అనుమతి ఇస్తున్నట్లు ఖట్టర్ స్వయంగా చంద్రబాబుకు తెలిపినట్లు సమాచారం. ఈ నిర్ణయంతో విశాఖ మెట్రో ఏర్పాటులో కీలక ముందడుగు పడినట్లయింది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.



...మిగతాది 2 లో

# మున్సి"పోల్"కు సర్వం సిద్ధం

- 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్
- 12,930 మంది అభ్యర్థులు పోటీ
- 8,203 పోలింగ్ కేంద్రాలను రెడీ
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 52 లక్షలఓటర్లు
- ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు
- ఈనెల 14వ తేదీన మేయర్, ఛైర్‌పర్సన్ల ఎన్నికలు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 10 :**
తెలంగాణలో దాదాపు 2 నెలలుగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి నేటితో తెరపడింది. ప్రచార గడువు ముగియడంతో.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఎన్నికల మైకులు బంద్ అయ్యాయి. ఈనెల 11వ తేదీన రాష్ట్రంలోని 7 కార్పొరేషన్లలో 414 వార్డు డివిజన్లకు.. 116 మున్సిపాలిటీల్లోని 2582 వార్డులకు పోలింగ్ నిర్వహించనున్నారు. మొత్తం పార్టీలు, ఇండిపెండెంట్లు కలిపి.. 12,930 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక ఈ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం.. 8,203 పోలింగ్ కేంద్రాలను రెడీ చేసింది. మొత్తం మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి 52 లక్షలకు పైగా ఓటర్లు ఓటు వేయనున్నారు. ఈనెల 13వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఈనెల 14వ తేదీన మేయర్, ఛైర్‌పర్సన్ల ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇక ఈనెల 16వ తేదీన ప్రమాణ స్వీకార కార్యక్రమాలు ఏర్పాటు చేయనున్నారు.

# గులాబీ పరువు నిలిచేనా..




**హైదరాబాద్, ఫిబ్రవరి 10 :**
అధికారం ఉన్నప్పుడు ఏదైనా చేయవచ్చు. సాధ్యం కానిది కాళ్ల దగ్గరికి తెచ్చుకోవచ్చు. 2020 పురపాలక ఎన్నికల్లో గులాబీ పార్టీ ఇలానే చేసింది. అధికారాన్ని ఉపయోగించింది. అంగ బలాన్ని ప్రయోగించింది. అర్థాన్ని వాడింది. తద్వారా తిరుగులేని శక్తిగా ఆవిర్భవించింది. 2020లో జనవరి నెలలో పురపాలక ఎన్నికలు జరిగాయి. నాటి ఎన్నికల్లో 120 మున్సిపాలిటీలు.. 9 కార్పొరేషన్లకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. నాటి ఎన్నికలలో గులాబీ పార్టీ సత్తా చూపించింది. ...మిగతాది 2 లో


2 పేజీ

# 19 నెలల బాలికపై కుక్కలు దాడి

- బాలికకు తీవ్ర గాయాలు
- 100వరుస సంఘటనలు జరిగిన పట్టించుకోరా..
- కుక్కల బారి నుండి కాపాడాలి అంటూ స్థానికుల డిమాండ్

**- జయభేరి, మేడ్చల్ :**
19 నెలల బాలికపై కుక్కలు దాడి చేసి గాయపరచిన ఘటన కండ్లకోయలో చోటు చేసుకుంది. కుక్కల దాడిలో బాలిక తీవ్రంగా గాయపడి ఆస్పత్రిపాలైంది.

# తగలబడిందా.. తగలబెట్టేరా..

2 పేజీ

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 10 :**
హైదరాబాద్‌లోని స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో సంభవించిన భారీ అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు, డిజిటల్ సాక్ష్యాలు అగ్నికి ఆహుతయినట్లుగా తెలుస్తోంది. సుమారు రెండు గంటల పాటు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చినప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఉదయం వేళ కార్యాలయం పనుల్లో నిమగ్నమై ఉన్న సమయంలో, అకస్మాత్తుగా కంప్యూటర్ ల్యాబ్ విభాగం నుంచి మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు ఇతర విభాగాలకు వ్యాపించాయి. దట్టమైన పొగలు భవనం మొత్తాన్ని కమ్మేశాయి. ఈ ప్రమాద సమయంలో లోపల ఉన్న ఒక వ్యక్తికి గాయాలు కాగా, వెంటనే అప్రమత్తమైన సహచరులు బాధితుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

# మున్సిపల్ ఎన్నికల తర్వాత పదవులు


...మిగతాది 2 లో

- ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 10 :**
మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులను భర్తీతో పాటు క్యాబినెట్ విస్తరణ చేయనున్నారా? అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఎన్నికలకు ముందు ఆ తర్వాత నేతలకు ఇచ్చిన హామీ ప్రకారం మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులు కట్టబెట్టాలని భావిస్తున్నారట. అయితే కొందరు తమకు పదవులు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని అల్టిమేటం జారీ చేస్తున్నారట. ఇంకొందరు అయితే తమకు పదవులు ఇవ్వకపోయినా సరే, కానీ వేరే పార్టీ నుంచి వచ్చిన వలస నేతలకు పోస్టులు ఇవ్వొద్దని అగ్రనేతలకు తేల్చి చెబుతున్నారట. ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే కాంగ్రెస్ పార్టీలో పదవుల జాతర స్టార్ట్ కానుందట. క్యాబినెట్‌లో మిగిలిన రెండు మంత్రి పదవులతో పాటు పలు కీలకమైన కార్పొరేషన్ పదవులను భర్తీ చేసేందుకు కాంగ్రెస్ కసరత్తు చేస్తోందట. మరోవైపు కులసంఘాల కార్పొరేషన్ ఛైర్మన్ల భర్తీపై కూడా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే మున్సిపల్ ఎన్నికల కోడ్ రావడంతో పదవుల భర్తీకి బ్రేకులు పడ్డట్లు చెప్పుకుంటున్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే కీలక పదవులు భర్తీ చేస్తామని చెబుతున్నారట ప్రభుత్వ పెద్దలు. క్యాబినెట్ బెర్తుల కోసం హస్తం పార్టీలో హెవీ కాంపిటేషన్ ఉంది. సామాజిక వర్గాల వారీగా అమాత్య యోగం కోసం పోటీ పడుతున్నారు నేతలు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఇక రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి గట్టి పట్టుబడుతున్నారు. ఢిల్లీకి వెళ్లి పార్టీ అధిష్టానానికి విన్నవించుకున్నారు. ఇంతలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి సభలో చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మాజీ ఎంపీ రంజిత్ రెడ్డిని మున్సిపల్ శాఖ మంత్రిని చేస్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కొత్త చర్చకు దారితీశాయి. సీఎం రేవంత్ ఫ్లోలో అలా మాట్లాడారా లేక రంజిత్‌రెడ్డిని మంత్రి చేయబోతున్నారా అనేది డిస్కషన్ పాయింట్‌గా మారింది. ఈ క్రమంలోనే వలస వచ్చిన నేతలకు కాకుండా..పార్టీలో ముందు నుంచి ఉన్న వారికి గతంలో హామీ ఇచ్చినవారికి అమాత్య పదవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు నేతలు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

- ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు
- తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 10 :**

ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక దేవి గ్రాండ్ హోటల్లో కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈనెల 12వ తేదీన జరుగు దేశ వ్యాపిత సమ్మెలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో పాటు విద్యార్థులు, యువజనలు, మహిళలు, మేధావులు, సామాజిక తరగతులు భాగస్వాములు కావాలని కోరారు. మన దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే 500 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని ప్రకటించారని అన్నారు.

రష్యా నుండి చమురు కొనుగోలు ఆపి అమెరికా చెప్పిన విధంగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం అన్యాయమని అన్నారు. ఒకవైపు ఆత్మనిర్భర భారత్ గురించి చెబుతూనే మరోవైపు భారత దేశంలోకి వచ్చే వస్తువులపై సుంకాలను పూర్తిగా తొలగించడం ఈ దేశ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజల జీవితాలను విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమేనని అన్నారు.ఈ ఒప్పందం అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్ తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయి. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుంది. మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుంది. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక. చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మనదేశంలోకి విచ్చలవిడిగా వస్తాయి.

మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం దివాళా తీస్తుంది. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుంది. మనదేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వస్తాయి.

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ మాట్లాడుతూ.. రైతులు పండించే పంటలకు ఎరువుల మీద సబ్సిడీలు తగ్గించి ఎరువులు ధరలు పెంచుతున్నది. 202627 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ లో ఎరువులపై సబ్సిడీ తగ్గించింది. విత్తన చట్టం, విద్యుత్ చట్టాలలో మార్పులు చేస్తున్నది. విత్తనంపై రైతు హక్కు కోల్పోతాడు. విద్యుత్ చట్టం 2025 ద్వారా స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఉండదు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి, పేదలకు ఉపాధి లేకుండా చేసే 2025 విబి జీ రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చింది. కేంద్రం 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించింది. ఈ విధానాలకు నిరసనగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని కోరుతూ కార్మిక వర్గం నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను గ్రామ, గ్రామాన నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, శివ, ఎన్పిఆర్డి సంఘం జిల్లా అధ్యక్షులు భుజంగా రెడ్డి, రాజు నాయక్, ఆవాజ్ సంఘం నాయకులు మహమ్మద్ బాబు, మహిళా సంఘం నాయకురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి చేయుతనిస్తాం

- లక్ష్మీపల్లి ఐఓబి మేనేజర్ అబ్దుల్ రహీం
- విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**జయభేరి, దేవరకద్ర :**



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా పరంగా తగిన చేయూతనందిస్తామని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ (ఐఓబి) లక్ష్మీ పల్లి శాఖ మేనేజర్ అబ్దుల్ రహీం అన్నారు. ఐఓబి బ్యాంక్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ హెచ్ యం లయన్ అశ్విని చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఐఓబి లక్ష్మీ పల్లి శాఖ మేనేజర్ అబ్దుల్ రహీం, అసిస్టెంట్ మేనేజర్ శివశంకర్, క్యాషియర్ గోవర్ధన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐఓబి మేనేజర్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదలతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఐఓబి బ్యాంక్ స్థాపించి 90 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా లక్ష్మీపల్లి లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 200 మంది విద్యార్థులకు వారి స్థాయికి అనుగుణంగా కంపాస్ బాక్స్ లు, పెన్నులు, పెన్సిళ్ళు తదితర విద్యా సామాగ్రిని ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. ఐఓబి బ్యాంక్ సేవలను విస్తరించేందుకు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలను అందజేసినట్లు తెలిపారు. ఖాతాదారులకు సేవలను అందించడంలో ఐఓబి అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. ప్రాథమిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఐఓబి అందిస్తున్న సహకారం గొప్పదన్నారు. ఐఓబి వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీచేసిన బ్యాంక్ మేనేజర్ అబ్దుల్ రహీం, అసిస్టెంట్ మేనేజర్ శివశంకర్, క్యాషియర్ గోవర్ధన్ లను ఉపాధ్యాయులు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఇంచార్జ్ హెచ్ యంలు దోమ శంకర్, అశ్విని చంద్రశేఖర్, నాగేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్, కావాలి సుజాత గ్రామస్థులు బోయ రాజు, మహమూద్, మన్యం కొండ, వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.


## నాగులపల్లిలో సంపూర్ణ

# మద్యపాన నిషేధంపై తీర్మానం

- గ్రామ పంచాయతీ పాలకమండలి తీర్మానాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు
- మద్యం దుకాణాలపై పలు చోట్ల సీసీ కెమెరాలతోపాటు, మరో ముగ్గురు వ్యక్తుల నిఘా
- నేటి నుంచి మద్యం అమ్మితే కఠినంగా వ్యవహరిస్తామన్న "నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి"
- చట్టాన్ని అతిక్రమిస్తే పోలీస్ కేసులు, జైలు శిక్షలు తప్పవని హెచ్చరిక జారీ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 10 :**





రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో మద్యపాన నిషేధానికి నూతన పాలక మండలి సభ్యులు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తీర్మానం చేశారు. పంచాయతీ కార్యదర్శి హరి శంకర్,నాగులపల్లి గ్రామ సర్పంచ్ నాల్లపురం రాధిక అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ సుమన్ గౌడ్, వార్డు సభ్యులు, గోడల భౌరయ్య,వానరాశి స్వామి,మొగుటం కుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో సంపూర్ణ మద్యపాన నిషేధంపై విస్తృతంగా చర్చించి తీర్మాన నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా నాగులపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మాట్లాడుతూ; గ్రామంలోనీ 17 కిరాణా షాపులకు గ్రామపంచాయతీ తీర్మానం పత్రాలను అంటించి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం గ్రామంలో అమ్మకూడదని అప్రత్రంలో పొందుపరిచామని కిరాణా దుకాణాల యజమానులకు వివరించారు. తీర్మానాన్ని ఏ ఒక్కరు అతిక్రమించిన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామంలో పలుచోట్ల సీసీ కెమెరాల నిఘాతో పాటు, ముగ్గురు వ్యక్తులను మద్యం అమ్మకాలపై నిఘా సమాచారం కోసం ఏర్పాటు చేశామని అన్నారు.

**మద్యపాన నిషేధ తీర్మానాన్ని షాపుల యజమానులు తూచా తప్పకుండా పాటించాలి.. గ్రామం అభివృద్ధి కోసమే ఈ కీలక నిర్ణయం..**

మద్యపాన నిషేధం చేయడానికి ముఖ్య కారణం ఇదివరకు గతంలో నాగులపల్లిలో ఎందరో మద్యం సేవించి కుటుంబాన్ని పట్టించుకోకుండా అనారోగ్యంతో ప్రాణాలు విడిచారని మద్యం వలనా గ్రామంలో చాలా మంది కుటుంబాలలో గొడవలు జరిగి పరిస్థితులు విషమంగా మారుతున్నాయని షాపు యజమానులు కూడా పాలు గమనించాలని అన్నారు. బెల్ట్ షాప్ ల వలన గ్రామం మరింత చిన్నాభిన్నమయి ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని అలాంటి నష్టం మరింత జరగకముందే మనం అప్రమత్తంగా ఉండి ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా అభివృద్ధిగా ముందుకు సాగాలని ఏరులై పారుతున్న ఈ మద్యం అమ్మకాలపై కఠినంగా వ్యవహరిస్తామని నూతన పాలకమండలి నాయకులు స్పష్టం చేశారు. మంచి ఆదర్శ గ్రామంగా నాగులపల్లి అభివృద్ధికి అందరూ సహకరించి మద్యం విక్రయిస్తే గ్రామ పంచాయతీ నాయకులకు లేదా,100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. గ్రామ పంచాయతీ తీర్మానాన్ని ఎవరైనా అతిక్రమిస్తే చూస్తూ ఊరుకోబోమని అలాంటి వారిపై కఠిన శిక్షలు, చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, ఆవుల నర్సింహా రెడ్డి, వేముల కుమార్, కారోబార్ నరసింహ, కొల్లూరి శేఖర్,గ్రామపంచాయతీ సిబ్బంది జంగయ్య, గ్రామ పెద్దలు బన్నె నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# నాయిబ్రాహ్మణుడి సమాజ సేవ

**జయభేరి, చర్ల, ఫిబ్రవరి 10 :**

చర్ల మండల కేంద్రంలో రఘు థియేటర్ రోడ్డులో స్థానికంగా నాయి బ్రాహ్మణ వృత్తి నిర్వహిస్తున్న గోరింట్ల వెంకటేశ్వరరావు కులవృత్తి చేసుకుంటూ నివసిస్తున్న ఆదర్శప్రాయమైన సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గోరింట్ల వెంకటేశ్వరరావు.మాట్లాడుతూ మానవసేవే మాధవసేవా పాత చర్ల సమీపంలో మతి స్థిమితం లేక ఒక వ్యక్తికి జుట్టు బాగా పెరిగి ఊడలు కట్టి ఉంది.ఆ వ్యక్తి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల సమక్షంలో గుండు చేశాను.ఈ సేవా నేనుసాక్షాత్తు పరమేశ్వరుడి సేవాగా భావిస్తున్నాను.నా వృత్తి ద్వారా ఈచిన్న సహాయం నాకు సంతోషం కలిగించింది.అని అన్నారు,ఇలాంటి కార్యక్రమాలుమరిన్నిచేయాలనిఆకాంక్షించారు.నాయి బ్రాహ్మణుడి ఈ చిన్న ప్రయత్నం సమాజానికి ఇలాంటి సేవ కార్యక్రమాలుమరెన్నోవారు చేయాలి. అని స్థానికులు అంటున్నారు.

# కీసర శివరాత్రి బ్రహ్మోత్సవాలు

- సీఎం రేవంత్ కు ఆహ్వానం అందించిన అధికారులు, అర్చకులు



**జయభేరి, హైదరాబాద్ :**

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న "కీసరగుట్ట మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు-2026" కు హాజరుకావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆలయ అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, ఆలయ ఈవో సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముఖ్యమంత్రికి ఆశీర్వచనలు అందించారు.

# సదాశివపేట మున్సిపాలిటీలో ఉద్రిక్తత

**జయభేరి, సంగారెడ్డి :**

ఓ హోటల్ వద్దకు వచ్చిన వృద్ధులు, పేదలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి డబ్బులు పంచడం వివాదానికి దారి తీసింది. ఓటమి భయంతో డబ్బుల పంపిణీకి జగ్గారెడ్డి తెర తీసారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. బైక్ పై తిరుగుతూ జగ్గారెడ్డి సదాశివపేటలో డబ్బులు పంచారు. స్థానికులు, బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు జగ్గారెడ్డి పై కేసు నమోదు చేసారు.



# యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 10:**

యాదగిరిగుట్ట ఎన్నికలకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం పోలింగ్‌కు సంబంధించిన మెటీరియల్‌ను పోలింగ్ ఆఫీసర్,మైక్రో అబ్జర్వర్,పీవోలు,ఏపీవోలు, ఓపీవోలకు అందించారు. యాదగిరిగుట్ట పట్టణంలోని మొత్తం 12 వార్డులు ఉండగా ఒక వార్డు ఏకగ్రీవమైంది. మిగతా 11 వార్డులకు 22 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డివో నాగిరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్ లింగస్వామి, తహసిల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో నవీన్‌కుమార్‌తో పాటు అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రచయితలను గుర్తించి వారిని ఆదుకోవడం అభినందనీయం



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 10 :**

రచయితలను గుర్తించి వారిని ఆదుకోవడం అభినందనీయమని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్నకిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కరుణా క్లినిక్ ఆవరణలో భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన మెరుగు వెంకట దాస్ కు మౌలాలి జవహర్ నగర్ కు చెందిన గుడి గంటల రాములు ప్రతి సంవత్సరం మాదిరిగా 20 సంవత్సరాలుగా సంవత్సరానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన సహకారంతో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగు వెంకట దాస్ చదివింది పెద్ద బాలశిక్ష అయిన రాసినటువంటి పుస్తకాలు 60 వరకు రాసిన వ్యక్తి తమలో ఉన్నటువంటి ఆధ్యాత్మికతను, ఆ మహానుభావుడులో ఉన్నటువంటి మహత్తరశక్తి గురించి గుడి గంటల రాములు గుర్తించి ఉన్నత కాలముగా ఈ సదుపాయాన్ని సాగించడం గొప్ప అదృష్టమని అన్నారు. ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేయడం అర్హనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి మహేష్, పోతర బోయిన జహంగీర్, పి రాము, ఏ వెంకటేష, కొత్త ప్రణయ్ రెడ్డి, తునికి అశోక్ పాల్గొన్నారు.

# పుర పోరుకు నేడే పోలింగ్ షాద్ నగర్ లో అధికార పీఠం దక్కెదెవరికో!




**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 10 :**

నేడే పోలింగ్ షాద్ నగర్ లో అధికారం దక్కెదెవరికో అనే అంశంపై నాయకులు ప్రజలు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. మున్సిపల్ మొదలైన పోలింగ్ వాడి వేడిగా అభ్యర్థుల పోటాపోటీ. కమలం, కారు, హస్తం ప్రముఖ పార్టీల పార్టీల నుండి పార్టీ బలపరిచిన అభ్యర్థులకు దీటుగా స్వతంత్ర అభ్యర్థుల పోటీ. ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తారో ఎవరికి కొట్టం కడతారు 13వ తారీకు తేలనుంది. నామినేషన్ దాఖల నుంచి నిన్న అర్ధరాత్రి వరకు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయిన నాయకులు. మంచి కోసం మార్పు కోసం అనే పదం నినాదాలతో ప్రజలను పరిచయం చేసుకుంటూ అభివృద్ధికి అండగా ఉంటామని హోటల్లో మనసును గెలుచుకుంటూ విస్తృత ప్రచారం చేసిన అన్ని పార్టీల నాయకులు. షాద్ నగర్ లో ఏ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెడతారు అనే అంశంపై రసవత్తరంగా జరుగుతున్న చర్చలు..

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సోదరుడి పరామర్శ



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం నాగారంలో మృతుని కుటుంబానికి మంగళవారం ఎమ్మెల్యే జిఎంఆర్ సోదరుడు భాస్కర్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యం కారణంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఏర్పుల లక్ష్మయ్య మృతి చెందారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న భాస్కర్ రెడ్డి ఆ గ్రామానికి వెళ్లి మృతుని పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిల్కానగర్ డివిజన్ కి నిధుల ప్రవాహం

- ఐదు సంవత్సరాల కాలంలో 126 కోట్ల రూపాయలతో అభివృద్ధి
- చిల్కానగర్ డివిజన్ లో 4 కోట్ల 48 లక్షల 50 వేల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల



జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలలో మరియు బస్తీల్లో సీసీ రోడ్ల కొరకు, నూతన స్టార్మ్ వాటర్ డ్రైన్ ట్రంక్ లైన్ ఏర్పాటుకు కమ్యూనిటీ హాల్ల శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. 1) అంబేద్కర్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 26.75 లక్షలు, 2) బీరప్ప గడ్డ ఆలయం ఎదురుగా భాస్కర్ ఇంటి నుండి రామాలయం వరకు సిసి రోడ్ నిర్మాణం కొరకు 20 లక్షలు, 3) బీరప్ప గడ్డ బ్యాలెన్స్ కమ్యూనిటీ హాల్ కొరకు 11 లక్షలు, 4) బీరప్ప గడ్డ ARK రెసిడెన్సీ నుంచి రామాలయం టెంపుల్ రోడ్డు వరకు సీసీ రోడ్డు నిర్మాణం కొరకు 20 లక్షలు, 5) బీరప్ప గడ్డ రామాలయం వెనక, ముందు భాగాన, చుట్టు పక్కల సిసి రోడ్ల కొరకు 52 లక్షలు, 6) సాయిరాం నగర్ కాలనీ ట్రాన్స్ఫార్మర్ నుండి శ్రీనగర్ కాలనీ శ్రీనివాస్ కిరాణా స్టోర్ వరకు.. స్టార్మ్ వాటర్ డ్రైన్ మరియు సిసి రోడ్డు కొరకు 90 లక్షలు, 7) ధర్మపురి కాలనీ లో మార్వాడి షాప్ నుండి రాంలాల్ ఇంటి వరకు సిసి రోడ్డు కొరకు 65 లక్షలు, 8)ప్రశాంత్ నగర్ మరియు నార్త్ ప్రశాంత నగర్ కాలనీలలో సీసీ రోడ్ల కొరకు 82 లక్షలు, 9) అజ్మత్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ కొరకు 12 లక్షలు, 10) బాలాజీ ఎంక్లేవ్, సాయిరాం నగర్ కాలనీలో నూతన టాయిలెట్స్ ల నిర్మాణం కొరకు 13.75 లక్షలు, 11) చిల్కానగర్ బాలేందర్ షాప్ వద్ద నవోదయ కాలనీలో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కొరకు 11 లక్షలు, 12) చిల్కానగర్ బొడ్రాయి ఎదురుగా గౌస్ గల్లీలో సిసి రోడ్డు కొరకు 15 లక్షలు, 13) చిల్కానగర్ బొడ్రాయి వెనకాల ఇమామ్ గల్లీలో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కొరకు 15 లక్షలు, 14) ఆదర్శనగర్ కాలనీలో స్వామి వివేకానంద స్కూల్ గల్లీలో నూతన డ్రైనేజ్ పైప్ లైన్ కొరకు 15 లక్షలు శంకుస్థాపనలు చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలలో 126 కోట్ల రూపాయలతో చిల్కానగర్ డివిజన్ లో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నియోజకవర్గంలోనే అత్యధికంగా చిల్కానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్ లో ప్రజల సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని అభినందించారు.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్లు, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజ్ పైప్ లైన్లు, వాటర్ పైప్లైన్లు, కమ్యూనిటీ హాల్ ల నిర్మాణం పార్కుల అభివృద్ధి, పార్కుల లో ఓపెన్ జిమ్ము ప్లేట్మెంట్లు, లాంటి అన్ని అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందని అన్నారు.

చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డికి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్లోని ప్రజలకు ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగామని అన్నారు. డివిజన్ లో సుమారు 126 కోట్ల రూపాయలతో 90 % పనులు పూర్తి చేసామని, మిగతా 10% పనులు కూడా ఎమ్మెల్యే సహకారంతో పూర్తి చేస్తామని అన్నారు.

అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. గడిచిన ఐదు సంవత్సరాలు కాలంలో చిలికానగర్ డివిజన్ ప్రజలు నన్ను ఒక సొంత సోదరి లాగా ఆప్యాయంగా పలకరిస్తూ డివిజన్లోని సమస్యలను నా వద్దకు తెచ్చి ఆ సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా పూర్తి చేశానని, చిల్కానగర్ డివిజన్ ప్రజలు నాపై నమ్మకంతో నన్ను కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన డివిజన్ ప్రజలు మరియు, మా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు గడిచిన ఐదు సంవత్సరాల పాటు మా వెంట ఉంటూ పార్టీ బలోపేతానికి డివిజన్ అభివృద్ధికి మాకు బలంగా మాకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్క బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు జీవిత కాలం ఉన్నంతవరకు రుణపడి ఉంటానని తెలుపుతూ, అదేవిధంగా.. ఈ ఐదు సంవత్సరాల కాలం పాటు ప్రతి ఒక్క మీడియా సోదరులు మేము చేసిన పనులను, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు చేర్చి మేము చేసిన అభివృద్ధిని వారికి తెలిసే విధంగా చేసిన మీడియా సోదరులు సోదరీమణులందరికీ కూడా మరొక సారి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు వారి కమిటీ సభ్యులు ముఖ్యంగా కాలనీ మహిళలు బస్తీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా పలు కీలక అభివృద్ధి పనులకు ఈరోజు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు 1.గాలిలియో నగర్, కాప్రాలోని ఫుట్ బాల్ గ్రౌండ్ వద్ద స్పోర్ట్స్ అరేనా & సమాధి స్థల అభివృద్ధి పనులు - వ్యయం రూ. 22.80 కోట్లు. 2. కుషాయిగూడ, చెర్లపల్లి వార్డు పరిధిలో స్టార్మ్ వాటర్ డ్రైన్లు (SWD), సమాధి స్థలాలు మరియు సీసీ రోడ్లకు సంబంధించిన 6 పనులు - వ్యయం రూ. 19.36 కోట్లు. (చిన్న చెర్లపల్లి రెండు దేవాలయాల సమీపంలో శంకుస్థాపన). 3. బండబావి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ ప్రాంతంలో ఇండోర్ & అవుట్ డోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం - వ్యయం రూ. 9 కోట్లు. 4. ఉప్పల్ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో ZHPS స్కూల్ భవనం మరియు ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటు - వ్యయం రూ. 2.10 కోట్లు. 5.నల్ల చెరువు వద్ద SNDP పనులు - వ్యయం రూ. 34.99 కోట్లు. (రాత్రి 11.55 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం, అలాగే ఉప్పల్ సర్కిల్ పరిధిలోని ఇతర పనులు). 6. ఉప్పల్ బాగాయత్ - HMDA ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, క్రీడా వసతులు, విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధితో ఉప్పల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన



జయభేరి, ఉప్పల్ :

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని బండబావి ప్రదేశంలో 9 కోట్ల అంచనా విలువతో నిర్వహించ తలపెట్టిన మల్టీస్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేసిన తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్వాగతం తెలియజేశారు. కార్పొరేటర్ గా ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఈరోజు చివరి రోజు అవడంతో ఈ యొక్క ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు మంజూరు చేసే ప్రక్రియలో ముఖ్యపాత్ర పోషించిన నగర మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం నా పదవీకాలంలో నా విజయంగా భావిస్తూ చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం మంత్రి బండబావి నమూనా డిజైన్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రాజెక్టు డిజైన్ వివరాలు మంత్రికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన



జయభేరి, మల్లాపూర్ :

మల్లాపూర్ డివిజన్, శక్తి సాయి నగర్ డివిజన్ లో సుమారు 2 కోట్ల 30 లక్షల వ్యయం కలిగిన కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఓల్డ్ మల్లాపూర్ లో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, ఓల్డ్ మల్లాపూర్ లో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమం, ఎస్వీ నగర్ కాలనీ ఫేస్ 3 లో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, భవాని నగర్ కాలనీ రోడ్ నెంబర్ 3 లో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన, భవాని నగర్ కాలనీలో రోడ్ నెం 15 లో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, న్యూ భవాని నగర్ కాలనీ లో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, మల్లికార్జున్ నగర్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన, చాణక్య పురి కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన, చాణక్యపురి కాలనీలో భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన, గోకుల్ నగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం, యాదవ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం, మునురు కాపు స్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన. ఇట్టి కార్యక్రమాలకు స్థానికులు, కాలనీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు..




## కొండాపూర్‌లో రూ. 700 కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 10 :

హైడ్రా హైదరాబాద్‌లో కబ్జాదారుల ఆట కట్టిస్తోంది. ఈ క్రమంలో కొండాపూర్ పరిధిలోని రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. నగరంలోని కొండాపూర్ ప్రాంతంలో అక్రమ కబ్జాకు గురైన భారీ విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. రూ.700 కోట్ల విలువైన ప్రభుత్వ భూములను హైడ్రా అధికారులు విజయవంతంగా స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి మున్సిపల్ కార్యాలయం నుంచి మదీనగూడకు వెళ్లే మార్గంలో హైడ్రా కీలక ఆపరేషన్ నిర్వహించింది. సుమారు ఏడు వందల కోట్ల విలువైన ఈ భూమిని కబ్జాదారుల నుంచి విడిపించి హైడ్రా స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి అప్పగించింది. స్థానిక జంగమోనికుంటకు సంబంధించిన 4 ఎకరాల భూమిని కొందరు కబ్జాదారులు ఆక్రమించారు. ఆ నీటి కుంటను మట్టితో పూడ్చి ప్లాట్లుగా మార్చి విక్రయించడానికి సన్నద్ధమయ్యారు. ఈ అక్రమాలపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందడంతో, వారు కబ్జాదారులపై కేసులు నమోదు చేశారు. ప్రజల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు ఆ విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కుంట చుట్టూ ఫెన్సింగ్ వేసి రక్షణ కల్పించారు. నగరంలోని ప్రధాన నాలాలపై ఉన్న ఆక్రమణలను తొలగించడం ద్వారా వర్షాకాలంలో నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టింది. ఇటీవల గండిపేట మండలం, నార్సింగ్ విలేజ్, ఆరుణోదయ హౌసింగ్ సొసైటీలోని పార్కును కబ్జాల చెర నుంచి హైడ్రా కాపాడింది. నార్సింగ్ చౌరస్తాలో 3 వేల గజాల పార్కు భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. ఆ భూమి విలువ రూ. 60 కోట్ల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంలోని ప్రకృతి వనరులను కాపాడటానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వ్యవస్థే హైడ్రా. జీహెచ్ఎంసీ పరిధిలోని ప్రభుత్వ ఆస్తులను రక్షించడం, చెరువులు, కుంటలు, నాలాలను కబ్జాల నుండి విముక్తి చేయడం, విపత్తు నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 'హైడ్రా'ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. గతంలో ఉన్న డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగానికి మరిన్ని అదనపు అధికారాలను కల్పిస్తూ హైడ్రా ద్వారా కబ్జాదారుల పని పడుతోంది. ముఖ్యంగా నగరం చుట్టూ ఉన్న చెరువుల ఎఫ్‌టీఎల్ (FTL), బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించి, భవిష్యత్తులో వరద ముప్పును తగ్గించాలని అనేది దీని ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు, అత్యవసర సమయాల్లో విపత్తుల నుంచి నగర ప్రజలను కాపాడేందుకు హైడ్రాకు ప్రభుత్వం అధికారులు ఇచ్చింది.

**గండిపేట, హిమాయత్ సాగర్:** జంట జలాశయాల పరిధిలోని క్యాచ్‌మెంట్ ఏరియాల్లో నిర్మించిన విలాసవంతమైన ఫామ్‌హౌస్‌లను, అక్రమ కట్టడాలను హైడ్రా సిబ్బంది తొలగించి ప్రభుత్వ భూములను కాపాడారు.

**అమీన్‌పూర్ చెరువు:** అత్యంత వివాదాస్పదమైన అమీన్‌పూర్ చెరువు సమీపంలోని ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి విడిపించి, అక్కడ వెలిసిన భారీ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.

**మాదాపూర్, శేరిలింగంపల్లి:** ఐటీ కారిడార్‌లోని విలువైన చెరువు శిఖం భూముల్లో నిర్మించిన అపార్ట్‌మెంట్ గోడలు, షెడ్లను తొలగించి కుంటలను సైతం హైడ్రా పునరుద్ధరించింది.

# శ్రీనారసింహుడి హుండీ ఆదాయం రూ.4.03 కోట్లు



జయభేరి, యాదగిరిగుట్ట :

తెలంగాణ ప్రసిద్ధి క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి హుండీ ఆదాయం రూ.4,03,02,821 వచ్చినట్లు యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ తెలిపారు. మంగళవారం జరిగిన హుండీ ఆదాయం లెక్కింపులో భాగంగా నగదుతో పాటు 136 గ్రాముల బంగారం,మూడు కిలోల ఆరు వందల గ్రాముల వెండిని హుండీలో భక్తులు సమర్పించుకున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. అమెరికా 1,605 డాలర్లు, సింగపూర్ 71 డాలర్లు, కెనడా 25 డాలర్లు, యూరప్ 40 యూరోలు, చైనా 110 యువన్, 39 రియల్,100 ఒమన్, 2 కువైట్, 1000 జపాన్, 140 థాయిలాండ్, 165 ఇంగ్లాండ్ పౌండ్స్, 225 ఆస్ట్రేలియా, 550 మయన్మార్, 2600శ్రీలంక, 2000 యుగాండా, 5000 ఇండోనేషియా, 110 సౌతాఫ్రికా, 20 నేపాల్, 15 భూటాన్, 20 పోలాండ్‌ను హుండీలో సమర్పించుకున్నట్లు తెలిపారు.

**నిత్యరాబడి..**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారికి మంగళవారం వివిధ శాఖల నుంచి భారీగా ఆదాయం వచ్చింది. నిత్యరాబడిలో భాగంగా స్వామి,అమ్మవార్లకు రూ.15,55,606 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,03,556, బ్రేక్ దర్శనం ద్వారా రూ.90,000 శ్రీసత్యనారాయణ వ్రతాల ద్వారా రూ.27,000, రూ.150 వీఐపీ దర్శనం ద్వారా రూ.1,50,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.1,68,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.39,000, ప్రసాద విక్రయం ద్వారా రూ.8,41,080, కల్యాణకట్ట ద్వారా రూ.28,500తోపాటు వివిధ శాఖలు, పాత గుట్ట ఆలయం ద్వారా ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

**శ్రీవారి సేవలో..**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని తమిళనాడు ఆళ్వార్ తిరునగరి పీఠం శ్రీరంగ రామానుజ జీయర్ స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకగా ఆలయ ఈవో స్వామి వారి జ్ఞాపిక, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మాట్లాడుతున్న మాధవీలత




జయభేరి, యాదగిరిగుట్ట :

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని,మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను అంధకారం చేసుకోవద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవీలత సూచించారు. మంగళవారం యాదగిరిగుట్టలోని పాలిటెక్నిక్ కాలేజీలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,జిల్లా ప్రొహిబిషన్,ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ సోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్య నిషేధ చట్టాలు, చెడు ప్రభావం అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలైతే తమ జీవితాలను శూన్యం చేసుకోవాల్సి వస్తుందని, జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని సూచించారు. మత్తుపదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలవుతుందని ,సంఘంలో ఉండే ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాల నిషేధానికి బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అనంతరం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ తమ శాఖ జిల్లాలో మత్తుపదార్థాల నిషేధానికి తీవ్రమైన కృషి చేస్తుందని, అవగాహన సదస్సులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు పదార్థాల వాడకం సంఘంలో చాప క్రింద నీరులా విస్తరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి, ఉపాధ్యక్షుడు పెంట రమేష్, మీడియేషన్ న్యాయవాది యం.రాజిరెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొమ్మ వెంకటేష్, న్యాయ సహాయ న్యాయవాది సాయి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, దీపిక, వేణుకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ ఉపేందర్, లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మా కూతురిని హిందూ ధర్మం విలువలతోనే పెంచుతున్నాం..

నిక్ జోనాస్ హాలీవుడ్‌కు చెందిన ప్రముఖ పాప్ గాయకుడు అలాగే మంచి నటుడు కూడా. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రాను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు నిక్. 2018లో వీరు వివాహం చేసుకున్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాల ప్రకారమే ఇద్దరూ వైవాహిక బంధంలోకి అడుగు పెట్టారు. నిక్ జోనాస్ ప్రియాంక కంటే 10 సంవత్సరాలు చిన్నవాడు. ఈ వయసు అంతరం కారణంగా మొదట్లో ఈ జంటపై బాగా ట్రోలింగ్ నడిచింది. అయినా అవేవీ పట్టించుకోకుండా తమ లైఫ్ ను లీడ్ చేస్తున్నారీ లవ్లీ కపుల్. ఇప్పుడీ స్టార్ కపుల్ కు మాలతి అనే అందమైన కుమార్తె కూడా ఉంది. ఇదిలా ఉంటే ప్రియాంక నిక్ జోనాస్‌కు భారతీయ సంస్కృతి, హిందూ మతం గురించి నేర్పింది. అందుకే ఇటీవలి ఇంటర్వ్యూలో, నిక్ జోనాస్ భారతదేశం గురించి, ముఖ్యంగా హిందూ మతం గురించి గొప్పగా మాట్లాడాడు. హిందూ మతం పట్ల తనకున్న అపారమైన గౌరవాన్ని వ్యక్తం చేశాడు. ఇటీవల ఓ షోలో నిక్ జోనాస్ మాట్లాడుతూ, 'నేను హిందూ మతం గురించి చాలా నేర్చుకుంటున్నాను. హిందూ మతం నిజంగా అద్భుతమైనది. ముఖ్యంగా హిందూ మతంలోని కర్మ సిద్ధాంతం నన్ను చాలా ప్రభావితం చేసింది. మనం ఇతరులకు మంచి చేస్తే, అది మనకే తిరిగి వస్తుంది. అలాగే మనం చెడు చేస్తే, మనకు చెడు జరుగుతుంది అనే సిద్ధాంతం నాకు నిజంగా నచ్చింది. భారతీయ పండుగలు, సంప్రదాయాలు ఇప్పుడు మా ఇంట్లో అంతర్భాగమయ్యాయి. నేను భారతీయ పండుగలను చాలా ఇష్టంగా జరుపుకుంటాను' అలాగే 'ధర్మ' కూడా చాలా అద్భుతం. అందుకే మా అమ్మాయి (మాల్తీ మేరీ)ని కూడా నిజమైన హిందూ విలువలతోనే పెంచుతున్నాం. ఆమెకు వాటి అర్థం తెలిసేలా చూస్తున్నాం. ఇలాంటి బహుళ సంస్కృతులు, మతాలు ఉన్న కుటుంబం దొరకడం నా అదృష్టం' అని నిక్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ప్రియాంక భర్త చెప్పిన ఈ మాటలు సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి. నెటిజన్లు నిక్ జోనాస్‌ను ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ఇక ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్.ఎస్. రాజమౌళి 'వారణాసి' సినిమా పనిలో బిజీగా ఉంది. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ సినిమాలో హీరోగా నటిస్తున్నాడు. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీ రాజకుమార్ ఇందులో కుంభ అనే విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకొంటోన్న ఈ సినిమా వచ్చే ఏడాది సమ్మర్ కానుకగా ఏప్రిల్ 07న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. మరోవైపు నిక్ కూడా లైవ్ కచేరీలు, కొత్త ఆల్బమ్స్, సినిమాలతో బిజీగా ఉన్నాడు.

# మరో మాస్ డైరెక్టర్‌కు గ్రీన్‌సిగ్నల్?



అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం కథలు వింటూ బిజీబిజీగా ఉన్నారు. టాలీవుడ్ దర్శకులే కాక, తమిళ, మలయాళ, కన్నడ దర్శకులు సైతం ప్రస్తుతం బాలయ్య ఇంటి ముందు కథలు చెప్పేందుకు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా టాలీవుడ్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ ఓ కథను బాలకృష్ణకు వినిపించారట. నటసింహానికి సైతం ఆ కథ బాగా నచ్చిందట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్టు సమాచారం. మలినేని గోపీచంద్ దర్శకత్వంలో బాలయ్య నటించనున్న 'NBK 111' సినిమా షూటింగ్ మార్చి 5న మొదలు కానుంది. ఈ సినిమా నిర్మాణంలో ఉండగానే హరీశ్‌శంకర్ సినిమాను కూడా పట్టాలెక్కించాలనే ఆలోచనలో బాలకృష్ణ ఉన్నారట. సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు తెలిసింది.

# రెమ్యునరేషన్ లేకుండా సినిమా



సినిమా కళాత్మక వ్యాపారం. ఇక్కడ తారలు తమ ఇమేజ్‌ను బట్టి పారితోషకాల్ని డిమాండ్ చేస్తుంటారు. ఇక అగ్ర తారలైతే రెమ్యునరేషన్ విషయంలో ఏమాత్రం రాజీపడరు. కానీ ఈ ధోరణికి భిన్నంగా అగ్ర కథానాయిక తమన్నా 'ఓ రోమియో' అనే హిందీ సినిమాలో అతిథి పాత్రలో నటించినందుకుగాను ఎలాంటి పారితోషికాన్ని తీసుకోలేదట. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. షాహిద్‌కపూర్, త్రిప్తి డిమ్రి జంటగా నటించిన ఈ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌కు విశాల్ భరద్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ నెల 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార కార్యక్రమాల సందర్భంగా దర్శకుడు విశాల్ భరద్వాజ్ రెమ్యునరేషన్ల అంశం గురించి మాట్లాడారు.
కథానాయిక తమన్నా, '12th ఫెయిల్' ఫేమ్ విక్రాంత్ మస్సే ఈ సినిమాలో అతిథి పాత్రల్లో నటించారని, తనతో ఉన్న స్నేహసంబంధాలతో పాటు ఓ మంచి కథకు న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో వారిద్దరూ పైసా పారితోషికాన్ని తీసుకోకుండానే నటించారని, ఈ రోజుల్లో అంతటి ఉదార స్వభావం ఉన్న వారు అరుదని ప్రశంసించారు. గెస్ట్‌రోల్ కోసం కొన్ని రోజులే కేటాయించినా.. ఇప్పుడున్న వ్యాపార దృక్కోణంలో ఉచితంగా నటించడం గొప్ప విషయమని బాలీవుడ్ వర్గాలంటున్నాయి. గత ఏడాది వచ్చిన 'ఓదెల2' తర్వాత తెలుగులో తమన్నా మరే చిత్రానికి సైన్ చేయలేదు.



## ముట్టుకుంటే కందిపోతుందేమో..

హీరోగా చేసిన రమేష్ బాబు ఆతర్వాత నిర్మాతగా మారి పలు సినిమాలను నిర్మించారు. మహేష్ బాబు హీరోగా నటించిన అర్జున్, అతిథి, దూకుడు సినిమాలను నిర్మించారు రమేష్ బాబు. రమేశ్ బాబు 8 జనవరి 2022లో కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కన్నుమూశారు. మహేష్ బాబుకు ఆయన అన్న రమేష్ బాబు అంటే ప్రాణం..చాలా సందర్భాల్లో ఈ విషయాన్నీ ఆయన తెలిపారు. రమేష్ బాబు కన్నుమూసిన సమయంలో మహేష్ బాబుకు కరోనా రావడంతో ఆయన అన్న చివరి చూపుకు నోచుకోలేదు. ఇక రమేష్ బాబుకు ఓ కొడుకు, కూతురు ఉన్నారు. రమేష్ బాబు కొడుకు జయకృష్ణ ఇప్పుడు హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నాడు. అజయ్ భూపతి దర్శకత్వంలో శ్రీనివాస మంగాపురం అనే సినిమా చేస్తున్నాడు. అలాగే రమేష్ బాబు కూతురు భారతి గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. రమేష్ బాబు కూతురు భారతి కూడా చూడచక్కగా ఉంది. ఈ చిన్నది సినిమా ఇండస్ట్రీలోకి రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. సోషల్ మీడియాలో భారతి పెద్దగా యాక్టివ్ గా ఉండదు. ప్రస్తుతం చదువుల్లో బిజీగా ఉన్న ఈ చిన్నది.. త్వరలోనే ఇండస్ట్రీలోకి వస్తుందేమో చూడాలి. అచ్చం హీరోయిన్ లా ఉన్న భారతి సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల పై మీరూ ఓ లుక్కేయండి.

# టాలీవుడ్ సెలబ్రిటీల సమక్షంలో ఘనంగా "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" సాంగ్స్



అదోనై పిక్చర్స్ క్రియేషన్స్ సమర్పణలో ప్రముఖ కొరియగ్రాఫర్ సత్య మాస్టర్ దర్శకత్వంలో అంకిత జాదవ్, రోహిత్ భోగ హీరో హీరోయిన్స్ గా నటించిన "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" పేరుతో రెండు సాంగ్స్ రిలీజ్ కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ పాటలకు కెకె రెడ్డి ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. జయంత్ ఆర్యన్ సంగీతాన్ని సమకూర్చిన "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" పాటలకు రాంబాబు గోసాల సాహిత్యాన్ని అందించారు. సింగర్స్ లిప్సిక, అదితి భావరాజు పాడారు. ఈ కార్యక్రమంలో దర్శకులు సాయి రాజేశ్, శైలేష్ కొలను, కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్, ఆషురెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొరియోగ్రాఫర్, డైరెక్టర్ సత్య మాస్టర్ మాట్లాడుతూ నేను ఒక ఈవెంట్ కోసం యూఎస్ కు వెళ్లినప్పుడు ప్రొడ్యూసర్ కేకే రెడ్డి గారితో పరిచయం ఏర్పడింది. అప్పటికే ఈ సాంగ్స్ హిందీ వెర్షన్ రెడీగా ఉన్నాయి. తెలుగులో చేయాలనే ఆలోచనను వారు నాతో షేర్ చేసుకున్నారు. అలా "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" సాంగ్స్ ను తెలుగులోకి తీసుకొచ్చే ప్రయత్నం ప్రారంభించాం. అతి తక్కువ మంది క్రూతో రెండు సాంగ్స్ ను తక్కువ టైమ్ లో కంప్లీట్ చేశాం. అన్నీ మేమే అయ్యి ఈ పాటలను చిత్రీకరించాం. ప్రొడ్యూసర్ కేకే రెడ్డి గారు ఎంతో ప్యాషనేట్ గా ఈ పాటలను ప్రొడ్యూస్ చేశారు. జయంత్ మ్యూజిక్, లిప్సిక, అదితి పాడిన తీరు, రాంబాబు గారి సాహిత్యం అన్నీ మిమ్మల్ని ఆకట్టుకుంటాయి అన్నారు.
నిర్మాత కేకే రెడ్డి మాట్లాడుతూ మా "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" సాంగ్స్ లాంఛ్ కు వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మంచి లవ్ ఫీల్ తో ఈ పాటలను బ్యూటిఫుల్ గా పిక్చరైజ్ చేశారు మా డైరెక్టర్ సత్య గారు. ఆయన కొరియోగ్రఫీ కూడా ఈ పాటలకు హైలైట్ అవుతుంది. లిప్సిక, అదితి ఈ పాటలను పాడిన విధానం చూస్తే వారికి గానకోకిల అని పిలవాలని అనిపిస్తోంది. జయంత్ మంచి ట్యూన్ తో కంపోజ్ చేశారు. ఈ పాటలు మళ్లీ మళ్లీ వినేలా ఉంటాయి. మీ అందరి ఆదరణ మా సాంగ్స్ కు దక్కుతుందని ఆశిస్తున్నాం అన్నారు. హీరోయిన్ అంకిత జాదవ్ మాట్లాడుతూ నేను బాలీవుడ్ నుంచి వచ్చాను. అక్కడ మ్యూజిక్ ఆల్బమ్స్ చేస్తుంటాను. నేను చేసిన ఐదో మ్యూజిక్ ఆల్బమ్ ఇది. "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" పాటలను న్యూయార్క్, షికాగోలో షూటింగ్ చేశాం. అక్కడ అనుకూల వాతావరణంలో సాంగ్స్ ను కష్టపడి చిత్రీకరించాం. సత్య మాస్టర్ డైరెక్షన్ లో ఈ సాంగ్స్ చేయడం సంతోషంగా ఉంది. మా పాటలను మీరంతా ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ జయంత్ ఆర్యన్ మాట్లాడుతూ ఈ సాంగ్స్ ను మేము హిందీలో చేశాం. తెలుగులోకి తీసుకురావాలని అనుకున్నప్పుడు ఇక్కడ మ్యూజిక్ లవర్స్ ఎలా రిసీవ్ చేసుకుంటారో అని సందేహించాం. కానీ మా సాంగ్స్ లాంఛ్ కు ఇంతమంది పెద్దలు గెస్ట్ లుగా వచ్చాక చాలా నమ్మకం కలుగుతోంది. మా సాంగ్స్ ను తప్పకుండా తెలుగు ఆడియెన్స్ అంతా ఇష్టపడతారు అన్నారు. నటి అషురెడ్డి మాట్లాడుతూ "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" సాంగ్స్ చాలా బాగున్నాయి. సత్య మాస్టర్ బ్యూటిఫుల్ గా తెరకెక్కించారు. హీరోయిన్ అంకితకు ఈ సాంగ్స్ తర్వాత తెలుగులో మంచి అవకాశాలు రావాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ సత్య మాస్టర్, ఆయన టీమ్ అంటే నాకు చాలా ఇష్టం. మాతో కూడా సత్య మాస్టర్ డ్యాన్సులు చేయించారు. "నువ్వే ఉండిపో ఇలా", "నువ్వేలే" సాంగ్స్ మంచి విజువల్స్ తో ఆకట్టుకుంటున్నాయి. చిన్న టీమ్ తీసుకుని ఈ పాటలను ఇంత బాగా తెరకెక్కించారు సత్య మాస్టర్. ఆయన కష్టం ఈ పాటలో తెలుస్తోంది. సత్య మాస్టర్ తో కలిసి పనిచేయాలని అనుకుంటున్నా. ఇండిపెండెంట్ మ్యూజిక్ ఇండస్ట్రీ మంచి పొజిషన్ లో ఉందిప్పుడు. మా చిన్నప్పుడు కూడా ప్రైవేట్ ఆల్బమ్స్ ఎంజాయ్ చేసేవాళ్లం. కథలో మాత్రమే ఫిట్ అయ్యే సాంగ్స్ మేము రూపొందిస్తాం. కానీ ఇండిపెండెంట్ ఆల్బమ్ లో ఆ పాట కోసం ఒక థీమ్ క్రియేట్ చేస్తారు. ఈ సాంగ్స్ ఈ టీమ్ అందరికీ మంచి పేరు తీసుకురావాలి అన్నారు. నటీనటులు అంకిత జాదవ్, రోహిత్ భోగ

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**